20న తాళ్లపాలెం లో జరిగే 'స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి సీఎంచంద్రబాబు రాక

విశాలాంధ్ర-కశింకోట: ఈ నెల 20వ తేదీన కశింకోట మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో జరిగే స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న నేపథ్యంలో గురువారం ఉదయం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ , కూటమి నాయకులు, అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు

పొన్నగంటి అప్పారావు , మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయిల మురళీధర్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి , అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ,ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ దాడి నాగరాజు, కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రామకృష్ణ ఏర్పాట్లును పరిశీలించారు.

అంతరాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కశింకోట: అనకాపల్లి మండలం తుమ్మ పాలలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న కరక. సామ్యూల్ దయానంద్ జూనియర్ బాలుర్ల విభాగంలో, బాలికల విభాగంలో టీ. జయశ్రీ (తొమ్మిదవ తరగతి) విజేతలుగా నిలిచి ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు ప్రకాశం జిల్లా జై పంగులూరు లో జరుగనున్న 44వ అంతర్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రూపానంది తెలియజేశారు .ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపల్ రూపానంది అభినందించి, ఇందుకు కోచింగ్ ఇచ్చిన స్కూల్ పిఇటిసి. హెచ్ .ఎల్. ఎం .శ్రీనివాస్ ని అభినం దించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

చోడవరం బాలికోన్నత పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నేడు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావునాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకి 24 మండలాల నుంచి, మండలానికి తొమ్మిది ప్రాజెక్టులు చొప్పున 216 ప్రాజెక్టు, విద్యార్థినీ, విద్యార్థులు నమూనాలతో వారి యొక్క గైడ్ టీచర్లతో సహా ఈ కార్యక్రమానికి హాజరు అయి ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో జరుపుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కమిటీలను ఏర్పాటు చేసి, పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు, వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు సి.ఆర్.యమ్.టి లు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు పాటించండి

విశాలాంధ్ర-మాకవరపాలెం: విద్యుత్ వినియోగదారులు పొదుపు చిట్కాలు పాటించడం ద్వారా విద్యుత్ ను ఆదా చేయవచ్చని మాకవరపాలెం సెక్షన్ ఏఈ ఎస్.బాలకృష్ణ అన్నారు. జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక సబ్ స్టేషన్ వద్ద పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 తేదీ వరకూ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడంతో విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకంలో ప్రభుత్వ రాయితీలను ఉపయోగిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈ దాలినాయుడు, లైన్ ఇన్స్పెక్టర్లు మాణిక్యాలరావు, రాజుబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

చీడికాడ హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-చీడికాడ: మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు మండలం లోని 13 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 65 విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు ప్రాజెక్టులకు సంబంధించి తొమ్మిది విభాగాల్లో నమోనాలను ప్రదర్శించారు గ్రీన్ ఎనర్జీ వాటర్ మేనేజ్మెంట్ వేస్ట్ మేనేజ్మెంట్ సస్టైనబుల్ అగ్రికల్చర్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ హెల్త్ అండ్ హైజానిక్ రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్ మాస్ మోడల్స్ గ్రీన్ టొనరీ సైక్లింగ్ ప్రాసెస్ తదితరు ప్రదర్శనలను మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ సతీష్ ప్రారంభించారు థీమ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ విండో ఎనర్జీ జిటీ డబల్యూ ఏ హచ్ యస్ కోణం పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమోనా ప్రథమ స్థానంలో నిలిచారు ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ చుక్కపల్లి హచ్ యం బి వెంకటరమణ గోవింద సోమేష్ మోదీనాయుడు యం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసినఎమ్మెల్యే

విశాలాంధ్ర-యలమంచిలి: నియోజక వర్గంలో పలువురికి మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి సి యం ఆర్ యఫ్ చెక్కులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. యలమంచిలి జిల్లా పరిషత్ అతిధి గృహంలో గల ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలు గ్రామాలకు చెందిన 12 మందికి 5. లక్షల 70000 రూపాయల. చెక్కులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%8%% ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడు తున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని కూటమి ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు అవసరం

విశాలాంధ్ర-రావికమతం :మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు రావి కమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగాయి. మండలంలోని 11 జడ్పీ హైస్కూకు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఏడు రకాల ప్రత్యేక అంశాలతో విద్యార్థులు తయారు చేసిన 54 విద్యా వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకు న్నాయి. ఎంపీపీ పైల రాజు. ఇన్చార్జి ఎంపీడీవో సీతారామస్వామి, ఎంఈవో-2 బ్రహ్మాజీ, ప్రధానోపాధ్యాయులు బి.వి.శ్రీని వాస్ వైజ్ఞానిక నమూనాల ను పరిశీలిం చారు. గ్రామీణ విద్యార్థుల్లో సైన్సు పట్ల అవగాహన స్థాయి పెరుగు దలకు ఇటువంటి ప్రాజెక్టులు దోహదపడ తాయని ఎంపీపీ పైల రాజు చెప్పారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, బి.జయశ్రీ, కె.పద్మలతో కూడిన కమిటీ విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలు పరిశీలించి మండల స్థాయికి ఎంపిక చేశారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన వైజ్ఞానిక నమూనాలను శుక్రవారం జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రదర్శించడం జరుగుతుందని ఎంఈవో-2 నవర బ్రహ్మాజీ తెలిపారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా విద్యార్థులర్యాలీ

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో అడ్డరోడ్డు లో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేసి మానహారంగా ఏర్పడ్డారు .పేదలకు ఎంతో ఉపయోగంపడే ఈ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దారుణం అని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ అన్నారు .ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనకకు తీసుకోవాలని డిమాండ్ .అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు చిన్న తాతాజీ ,మహేష్ లక్ష్మణ్,దివ్య,పుష్ప,భవాని,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నానెఱ..

ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

ఏఐటీయూసీ

విశాలాంధ్ర-అనకాపల్లి : ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలో పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు జిల్లాలలోని బోధనాసుపత్రులు, వైద్యకళాశాలలో శానిటేషన్, సెక్యూరిటి, పెస్ట్ కంట్రోల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్. ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడోట ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం విశాఖ అక్కయ్య పాలెం లో కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ లేబర్ కమిషనర్ రామారావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రులు,కాంట్రాక్ట్ ఏజన్సీల ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం కనీస వేతనం చెల్లించుటలేదు. ప్రావిడెంట్ ఫండ్, కార్మికరాజ్య భీమా చెల్లింపులు ఆయా చట్ట ప్రకారం చెల్లించకుండా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా అరకొరలుగా చెల్లిస్తున్నారు. కార్మిక చట్ట ప్రకారం కనీస సౌకర్యాలైన నియామకపు ఉత్తర్వులు, యూనిఫారం, సెలవులు వంటివి అమలు జరుపుటలేదు.అని తెలిపారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకుని కార్మిక లు, కాంట్రాక్టర్లు తో జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేసీ పేద రోగులకు సేవ చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికులకు తగు న్యాయం చేయాలని తెలిపారు కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ కార్మిక సంఘం నాయకులు ఆకుల భవాని, లక్ష్మి, వద్దాది అప్పలరాజు, ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అడపా ను పరామర్శించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల...

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: వద్దాది గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా నరసింహమూర్తి ని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పరామర్శించారు. నరసింహమూర్తి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంగా హాస్పటల్ కి వెళ్లి వైద్యం చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తాతయ్యబాబు నర్సింహా మూర్తి స్వగృహం కు వెళ్ళి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తాతయ్య బాబు తోపాటు పిఏసిఎస్ అధ్యక్షులు దొండా నరేష్, దొండా రమేష్ కూడా ఉన్నారు.

రైతులందరికీ పంట రుణాలు...

విశాలాంధ్ర-కోటవురట్ల: 1. లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సత్యనారాయణ: పంటల పండించే రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఆర్టికల్చర్ సిబ్బంది తోపాటు వివిధ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు అవసరం మేరకు పంట పెట్టుబడుల నిమిత్తం రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవసాయ శాఖ ఆర్టికల్చర్ పశుసంవర్ధక శాఖ వెలుగు సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు పొందేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి రైతుకి రూ 1.60 లక్షల వరకు రుణం మంజూరు చేస్తామన్నారు. రైతులు వారి పొలంలో పంటల పండించుకుంటూ తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించినట్లయితే వారికి పావలా వడ్డీ తిరిగి చెల్లిస్తామన్నారు. కౌలు రైతులు కూడా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. రైతులను బ్యాంకు మేనేజర్లు బ్యాంకుల చుట్టూ తిప్పించుకోకుండా సకాలంలో వారికి రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రుణాల రికవరీలో వ్యవసాయ శాఖ పశు సంవర్ధక శాఖ ఆర్టికల్చర్ వెలుగు సిబ్బందిని సమన్వయం చేసుకొని రుణాలు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కోటవురట్ల సెక్రటర రఘురాం, స్టేట్ బ్యాంకు మేనేజర్ సోమశేఖర్ బాబు, నాతవరం, మాకవరపాలెం, కోటవురట్ల మండలాలకు చెందిన వివిధ బ్యాంకర్లు, అధికారులు పాల్గొన్నారు.

భార్య ఫిర్యాదుతో భర్తపై కేసు నమోదు

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలంలోని నామవరం గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు మేరకు ఆమె భర్తపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు తరలించారు. రెండేళ్ల క్రితం వివాహం చేసుకొని, ఏడాది నుంచి వేరే మహిళతో ఉంటూ, తనను పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నట్లు భార్య, భర్త పై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సీఐ అప్పన్న ఆదేశాల మేరకు ఎస్సై పురుషోత్తం కేసు నమోదు చేసి రౌతులపూడి కి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి

పిపిపి విధానంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి : సిపిఐ

విశాలాంధ్ర-నర్సీపట్నం: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా ఈరోజు నర్సీపట్నం శ్రీ కన్య జంక్షన్ నుంచి అబీద్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు తెలిపారు పేదలకు ప్రజారోగ్యం మెరుగ్గా ఉండాలంటే ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు నిర్వహించాలని దొరబాబు డిమాండ్ చేశారు .వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. పది మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే 590 జీవోను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది అన్నారు. మెడికల్ సీట్లు సంబంధించి 107, 108 జీవోలను రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. స్థానికంగా మెడికల్ కళాశాల వస్తే దానికి అనుకొని 200 పడకల ప్రభుత్వ హాస్పటల్ వస్తుందని దానివల్ల నర్సీపట్నం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఏమైనా అత్యావసరం అయితే ఎంతో ఉపయోగపడుతుందని ఇప్పటివరకు ఏమైనా అవసరమైతే విశాఖపట్నంలో ఉన్న కేజీహెచ్ కు వెళ్లే పరిస్థితిలో మార్గమధ్యలోనే మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు.ఈ మెడికల్ కళాశాల వల్ల ప్రభుత్వ హాస్పటల్ ప్రజలకు ప్రజా వైద్యం అందుబాటులో ఉంటుందని కాబట్టి ఒకసారి స్థానికంగా ఉన్నటువంటి శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ఆలోచించి ప్రజాల ఆరోగ్యం ప్రజల సంక్షేమాన్ని కాపాడే విధంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిక జారీ చేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 50% సెల్ఫ్ ఫైనాన్స్ కోటా కింద సీట్లను భర్తీ చేయడానికి యువగలం పాదయాత్రలో పెద్ద ఎత్తున వ్యతిరేకించి మేము అధికారంలోకి వస్తే 100% ఉచితంగా వైద్య విద్యని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చిన నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి హామీ ఎక్కడికి పోయిందని అన్నారు. కోటమి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మెడికల్ సీట్లు తో పాటు కళాశాలలను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేసే పరిస్థితిని తీసుకొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేస్తామని ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీని విస్మరించి స్కాలర్షిప్ లు విడుదల చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే పద్ధతిలో కూటమి ప్రభుత్వం నడుచుకుంటుందనిఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకొని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వి.రమణ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి అప్పలనాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబ్జి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావు జగ్గారావు, పరమేశ్వరి,గురుబాబు, రాధాకృష్ణ, రైతు సంఘం నాయకులు భవాని, సిపిఐ నాయకులు అర్జున్,లక్ష్మి, దొర, దేవుడుబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల పి.పి.పి.విధానం రద్దు చేయాలి

కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబుకు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర-గొలుగొండ : ప్రభుత్వ నూతన వైద్య కళాశాలలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం గొలుగొండలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ మామ్లాడుతూ రాజకీయ పార్టీలు ఓటమి, గెలుపు సహజం ఏ ప్రభుత్వం అయినా పేద మధ్య తరగతి ప్రజలుకు కావలసింది విద్య వైద్యం, పరిశ్రమలు అని ఆలోచిస్తారు ఇవి ప్రభుత్వపరంగా కొనసాగించక పోతే వేల లక్షలతో విద్యను ఎలా అభ్యసించ గలుగుతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పథకాలు వలన లబ్ది పొందలేని లబ్ధిదారులు అనేక సమస్యలపై ఎంతోమంది ఉన్నారు ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక నాయకత్వం చొరవ తీసుకొని గతంలో జరిగిన తప్పులను ప్రస్తుత పథకాలను రాజకీయ పార్టీలకు అతీతంగా వారిని గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలు గుర్తిస్తారు లేనిచో గత ప్రభుత్వంలాగా గద్దె దిగే అవకాశం ఉంటుందని మృత వీరుల ఆశయాలతో ప్రతి ఒక్కరూ ప్రజా ఉద్యమ బాటలో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా సూరిబాబుగారి నాయకత్వం లో పనిచేసిన కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబుకు విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ విస్తృతంగా ఉన్నప్పుడు గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేవారు సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ సాగు భూములకు సాగు హక్కు పట్టాలు ఇవ్వాలని ఎన్నో ఉద్యమాలు చేశారు వారి ఆశయాలను ముందుకు తీసుకొని ప్రజా సంక్షేమం కోసం ప్రజా పోరాటం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జి రాధాకృష్ణ, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి డి భవాని, సిపిఐ కార్యవర్గ సభ్యులు మేకా భాస్కరరావు, బి.అప్పలనాయుడు పి.ప్రసాద్, ఎమ్.పెదబాబులు, పి.అప్పల కొండ, ఎమ్.విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు

మార్చిలోగా పెండింగ్ గృహాల పూర్తి చేయాలి

హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలంలో వివిధ దశల్లో ఉన్న ప్రభుత్వ గృహాల నిర్మాణాలను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఈఈ శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని జానకిరాంపురం, కుసర్లపూడి, కొండపాలెం గ్రామాల్లో పర్యటించి గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో మండలానికి మంజూరైన మొత్తం 770 గృహాల్లో 210 ఇళ్లు ఇంకా వివిధ దశల్లోనే ఉన్నాయని ఈ సందర్భంగా ఈఈ తెలిపారు. నిర్మాణాలు పూర్తికాకపోవడానికి గల కారణాలను లబ్ధిదారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీల అనంతరం రోలుగుంటలోని స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఏఈలు, సిబ్బందితో ఈఈ శ్రీనివాసరావు, డీఈ ఉమాశంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పీఎంఏవై పథకం కింద అందిన దరఖాస్తులు, ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలపై సమగ్రంగా సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ డీఈ ఉమాశంకర్, హౌసింగ్ ఏఈ రామకృష్ణతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం

వీరు యాదవ్ ఆగ్రహం

విశాలాంధ్ర-అనకాపల్లి: నగరం నడిబొడ్డున జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ తరలించాలని నెహ్రూ చౌక్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ గురువారం ప్లకార్డుతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా అనకాపల్లిని అద్దంలా తుడిచేస్తున్న జీవీఎంసీ అధికారులు ను చూస్తుంటే పుర ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుందని. ఎన్నడూ లేని విధంగా విదులను సక్రమంగా నిర్వహిస్తున్నారా.. లేక వీరికి డబల్ బోనస్సులు ఏమైనా వచ్చాయా అనే అనుమానాలు వస్తున్నాయని. ఎందుకంత అచ్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని. ఆరా తీస్తే, అనకాపల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీన విచ్చేస్తున్నారని అది కూడా స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి కి వస్తున్నందున జీవీఎంసీ అధికారులు ఇంత హడావిడి చేస్తున్నారని అన్నారు. నిజానికి అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ క్లీన్ చేయాలని వాకర్స్, పుర ప్రజలు, ప్రజాసంఘాలు, మీడియా వాళ్ళు గత ఎన్నో నెలలుగా నెత్తి నోరు మొత్తుకున్నా.. జీవీఎంసీ అనకాపల్లి జోనల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలే లేవని. అలాంటిది సీఎం వస్తున్నారని గ్రౌండ్ ని అద్దంలా మార్చారని. నగరం నడిబొడ్డున డంపింగ్ యార్డ్ యొక్క చెత్తను తరలించడానికి విశాఖపట్నం నుంచి అదనంగా వాహనాలు పెట్టి మరి తరలిస్తున్నారని. కొండలా పేరుకుపోయిన కాలువల పూడిక తీతల యొక్క సింక్ ని జెసిబిలను, రోడ్ రోలర్లు పెట్టి చదును చేసేస్తున్నారని. నిజానికి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వస్తున్నప్పటికీ కూడా డంపింగ్ యార్డ్ ని తరలించకపోవడం. ఊరు చివర డంపింగ్ యార్డ్ ఉండాల్సిన స్థలంలో పార్కులు, ఆర్డీవో కార్యాలయాలు, తెలుగుదేశం పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించి అది సి ఎం నారా చంద్రబాబునాయుడు తోనే ప్రారంభోత్సవం చేయించడం కూడా స్థానికులుగా ఎంతో ఆవేదన చెందుతున్నామని. ఎక్కడైనా నగరం నడిబొడ్డున ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు ఉంటాయే కానీ, నగరం నడిబొడ్డున జనావాసాల మధ్య జీవీఎంసీ కార్యాలయంలో డంపింగ్ యార్డ్ ఉండడం ప్రపంచంలోనే ఎక్కడ ఈ విధంగా ఉండదని. గత 13 ఏళ్ల నుంచి స్థానికులుగా ఎంతో నరకం అనుభవిస్తున్నామని. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని తక్షణమే ఈ డంపింగ్ యార్డ్ ని తరలించాలని డిమాండ్ చేశారు.

వజ్రగడ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-నర్సీపట్నం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఆవిష్కరించారు. నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో గెలిచిన విజేతలకు భారీ బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 20 వేల రూపాయలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు డిసెంబర్ 21వ తేదీన వజ్రగడ గ్రామంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి.ఈ టోర్నమెంట్‌కు వజ్రగడ టీడీపీ నాయకులు తమరాన అప్పలనాయుడు గారు స్పాన్సర్‌గా వ్యవహరిస్తూ తమ వంతు సహకారాన్ని అందించారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఆయన చూపుతున్న చొరవను స్పీకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ లగుడు చంద్రశేఖర్, వజ్రగడ గ్రామ యువత మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

మాడుగులలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల జిల్లా పరిషత్ బాలుకున్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. మండలంలోని పది పాఠశాలల నుంచి విద్యార్థులు 50కి పైగా ప్రయోగాలను ప్రదర్శించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ ప్రయోగాలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కోటవురట్ల: పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త గడ్డం బుజ్జి జన్మదిన వేడుకలను మండలంలో జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం గడ్డం బుజ్జి జన్మదినం సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి గడ్డం బుజ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు, రొట్టెలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. గెడ్డం బుజ్జి జనసేన పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడుతూ, రాజకీయంగా ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, వైద్య సిబ్బంది, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

ఎంఈఓఎస్ లక్ష్మణరావు

విశాలాంధ్ర-సబ్బవరం: విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మ శక్తిని పెంపొందించుకోవచ్చునని స్థానిక ఎంఈఓ ఎస్. లక్ష్మణరావు అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ కు అయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 8 హై స్కూల్స్, ఒక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 8 ప్రాజెక్టలు నమూనాలను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపోందించేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి-1 ఎస్. లక్ష్మణరావు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతిరావు ,సైన్స్ ఉపాధ్యాయులు సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ లో 65 ప్రాజెక్టులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు 65 సైన్సు ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, మండల విద్యాశాఖ అధికారులు కే.ఎన్.గాంధీ, జి.రమేష్ బాబు తదితరులు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించారు.

రోలుగుంటలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు 8, కేజీబీవీ 1, రెండు యూపీ స్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 27 రకాల సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు వ్యక్తిగత విభాగం, గ్రూప్ విభాగం, టీచర్ విభాగాలుగా నిర్వహించగా, విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ అవగాహన ప్రతిబింబించేలా ఉన్నాయి. కార్యక్రమాన్ని ఎంఈఓ జాన్ ప్రసాద్ ఉపాధ్యాయులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జాన్ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఎంతో దోహదపడతాయన్నారు. పుస్తక పరిమితమైన జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక అవగాహన కలిగినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభ చూపగలరని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థులు శుక్రవారం చోడవరంలో నిర్వహించబోయే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొననున్నట్లు ఎంఈఓ జాన్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచడంతో పాటు నూతన ఆలోచనలకు వేదికగా నిలిచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

రైతు బజార్‌కై 20వ రోజు చేరిన ఆమ్ ఆద్మీ దీక్షలు

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల నెహ్రూ చౌక్ లో రైతు బజారు ఏర్పాటు చేయాలని,రైతు పండించిన కూరగాయలు అమ్మగా మిగిలిన వాటిని దాచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 20వ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అనకాపల్లి ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు మాట్లాడుతూ. రైతు బజారు ఎప్పుడు ప్రారంభించేది తేదీని ప్రకటించాలని కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20వ రోజు గోర్లు వెంకటేశ్వరరావు అడ్డబోయిన నారాయణ రావు ఎల్లపు రామ శేషు పాల్గొన్నారు. నిరాహార దీక్షలో కూర్చున్న వారికి వేగి సూరిబాబు పి భాస్కరరావు ఆయుర్వేదిక్ డాక్టర్ ఎస్ ప్రకాష్ సంఘీభావాన్ని తెలియజేశారు మీరు చేస్తున్న దీక్ష విజయం సాధించాలని అన్నారు.

20న తాళ్లపాలెం గ్రామంలో జరిగే 'స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కశింకోట : ఈ నెల 20వ తేదీన కశింకోట మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో జరిగే స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న నేపథ్యంలో గురువారం ఉదయం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ , సభా ప్రాంగణం మరియు హెలిపాడ్, కార్యకర్తలతో సమావేశం అయ్యి , పరిశీలించారు. ఎమ్మెల్యే తో పాటు పరిలించిన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ . కార్పొరేషన్ చైర్మన్ లు మళ్ళా సురేంద్ర,బత్తుల తాతయ్య బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ , ప్రోగ్రాం కమిటీ సభ్యులు రఘు , సభ ప్రాంగణాన్ని పరిశీలించారు.,బీజేపీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి అప్పారావు , మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయిల మురళీధర్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి , అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ,ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ దాడి నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

ప్రతి భారతీయుడు అన్ని మతాలను గౌరవించాలి

ఆళ్ళ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక బిసి, బాలలు ఎస్సీ బాలలు బీసీ బాలికలు గల ప్రభుత్వ వసతి వసతిగృహంలో అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మధుబాబు బీసీ నాయకులు నటభూషణ్ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడ అప్పారావు , హెచ్ డబ్ల్యు ఓ సవిత,అబ్దుల్ కలాం సేవా సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ ఆదారి పవన్, బృహస్పతి, అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. క్రిస్మస్ వేడుకలు ఏసుప్రభు పుట్టిన రోజు అని శాంతికి చిహ్నంగా ఏసుప్రభు జీవిత చరిత్ర బైబుల్లో రాయబడ్డారని ఇది రోమన్ దేశస్తులు యొక్క మతమని ప్రపంచ శాంతి దూతగా ఏసుప్రభు అవతరించాడని వాళ్ళు చెబుతూ ఉంటారని కనుక ప్రతి ఒక్కరు కూడా ఇందులో నేర్చుకోవాల్సింది శాంతి నీ ప్రేమని ప్రతి ఒక్కరికి అందించాలని ఈ యొక్క మత గ్రంథం చెబుతుందని అన్నారు అన్ని మతాలను గౌరవించాలని స్వేచ్ఛ సమానత్వం ప్రతి ఒక్కరికి మన రాజ్యాంగంలో ఇవ్వబడిందని మన భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవిస్తారని అన్నారు మతం ఎప్పుడు సాటి వ్యక్తిని ప్రేమించాలి గౌరవించాలని చెబుతుందని అవి ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు అబ్దుల్ కలాం సేవా సంఘం యువతలో చైతన్యం తెచ్చే కార్యక్రమాలు ఎన్నో చేస్తుందని రాజ్యాంగం పట్ల అలాగే నేటి యువత ఏ విధంగా ఉండాలి అన్న విషయాలపై చైతన్యం తీసుకొస్తూ ముందుకు వెళుతుందని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని యువత సేవను అలవర్చుకోవాలని అన్నారు అనంతరం అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు చేతుల మీదగా విద్యార్థులందరికీ క్రిస్మస్ క్యాప్ లు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

పిల్లవానిపాలెంను ప్రత్యేక పంచాయతీ చేయాలి

గుడివాడ గ్రామ సచివాలయం వద్ద గ్రామస్థులు ధర్నా

విశాలాంధ్ర-రావికమతం: మండలంలోని గుడివాడ పంచాయతీ శివారు పిల్లవాని పాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతి గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్థులు గురువారం గుడివాడలోని గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేశారు. గుడివాడ నుంచి విడదీసి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ప్రస్తుతం పిల్లవానిపా లెం గ్రామం గుడివాడకు శివారు గ్రామంగా ఉంది. ఈ గ్రామంలో సుమారు 1200 జనాభా ఉన్నారు.గుడి వాడ పంచాయతీ కేంద్రం గా ఉండగా కిలో మీటర్ దూరంలో ఉంటుంది. నూతన పంచాయతీగా ఏర్పాటుకు పిల్లవాని పాలెం గ్రామం అన్ని విధాలా అనుకూలంగా ఉందని ఆ గ్రామస్థులు గుడివాడ మాజీ సర్పంచి ఐతిరెడ్డి కన్నంనాయుడు, పుప్పాల రాము తదితరులు చెప్పారు. ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్థులు అందరం ఏకగ్రీవ తీర్మాణం చేసి ఆ ప్రతిపాదనతో కూడిన వినతిపత్రంను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు ఇవ్వగా తీసుకోడానికి ఆయన నిరాకరించారని చెప్పారు. కార్యదర్శి తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుతో పాటు పంచాయతీ కార్య దర్శి తీరుకు నిరసనగానే గ్రామ సచివాల యం వద్ద ధర్నా చేపట్టినట్టు మాజీ సర్పంచి కన్నంనాయుడు, పుప్పాల రాము తెలిపారు. ప్రత్యేక పంచాయతీని ఆశిస్తూ తాము అందించిన వినతి పత్రంను కార్యదర్శి తీసుకొని మండల, జిల్లా స్థాయి అధికారులకు నివేదించాలి పిల్లవానిపా లెంను ప్రత్యేక పంచాయతీ చేయాలని వారంతా డిమాండ్ చేసారు.

2వ రోజు జరిగిన 5వ కలెక్టర్ల సదస్సు పాల్గొన్న కలెక్టర్ , ఎస్పీ



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతి సచివాలయంలో జరిగిన రెండవ రోజు 5వ కలెక్టర్ల సదస్సులో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు.రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు , శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించిన ఈ సదస్సులో జిల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు జిల్లా అధికార వర్గాలు తెలిపాయి.. జిల్లాలో కొనసాగుతున్న ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ నివేదించారని తెలిపారు. సామాన్యుడికి ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా చూడాలని, పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన దిశానిర్దేశంపై చర్చించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలన , నేరాల నియంత్రణపై ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్యమంత్రికి వివరించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో భద్రత, ఉపాధి అవకాశాలు , పరిశ్రమల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధి లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నట్లు తెలిపారు.

అటల్-మోదీ సుపరిపాలన యాత్రనువిజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ఈ నెల 20వ తేదీన అనకాపల్లి జిల్లాలో జరిగే కార్యక్రమానికి ప్రజలు , కూటమి నేతలు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు పిలుపునిచ్చారు . గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కూండ్రపు నాయుడుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు జిల్లాల్లో పూర్తి చేసుకున్న అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్రను పీవీఎన్ మాధవ్ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళు తున్నారన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు . అటల్ %-% మోదీ ప్రభుత్వాల సంకల్పాలు, ప్రజలకు అందించిన విజయాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొరుప్రోలు చిన్నారావు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలి

పీడీఎస్ఓ

విశాలాంధ్ర-చోడవరం: ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) పేరుతో ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 21న పిడిఎస్ఓ విద్యార్ధి సంఘం ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ్ భవన్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ గోడ పత్రికను గురువారం విడుదల చేశారు. నిర్వహిస్తున్నది. దీనికి సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పీడీఎస్ఓ సంఘ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ లోక్ సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నీతి ఆయోగ్ దిశా నిర్దేశం మేరకు రాష్ట్రంలో గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలకు అనుమతి ద్వారా ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభిందన్నారు. ఏ, బి, సి పేరుతో 107, 108 జీవోలను తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో సీట్ల అమ్మకానికి వైసిపి ప్రభుత్వం తెరతీసిందన్నారు. అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుపుతామని 100% వైద్య విద్య సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్మకంతో పాటు మెడికల్ కాలేజీ లను దాని అనుబంధంగా ఏర్పాటు చేయవలసిన హాస్పిటల్స్ లను కూడా పి.పి.పి పేరుతో ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని, ఈ చర్య వైద్య విద్యను, పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమేనని దుయ్యబట్టారు. వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షగా మారిందని, మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేటు వ్యక్తులకు అందిస్తే, ప్రజలకు వైద్యం మరింత దూరం చేయబడుతుందన్నారు. ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేననీ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, ఈనెల 21న విజయవాడలో జరుగుతున్న పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు ఎల్. వరహాల నాయుడు, బి.కుమార్, వై. యశ్వంత్, ఎన్. తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం

విశాలాంధ్ర-యస్.రాయవరం మండలంలో కర్రివానిపాలెం గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మార్గశిర మాసం గురువారం కావ దంతో చుట్టుపక్కల గ్రామాలు ఎస్. రాయవరం, వెంకటా పురం, లింగరాజుపాలెం గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు .భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గంగిరెడ్ల కాలనీలో డ్రైనేజీలు , రోడ్ల సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే సోదరుడు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని సబ్బవరం మేజర్ పంచాయతీ పాత సబ్బవరం శివారు, గంగిరెడ్ల కాలనీలో గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు జనసేన నేతల ఆధ్వర్యంలో డ్రైనేజీలు , రోడ్డులు ను సందర్శించి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకువెళ్ళి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొర్లి చైతన్య,జనసేన నేతలు ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, బంతి కోళ్ల పద్మ,,ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు, గొర్లి కుమార్ స్వామి, గండి దేముడు బాబు, టి శేఖర్, పల్లి మంగరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు సాధించిన "సీఎం చంద్రబాబు'

హర్షం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్"అనే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించడం యావత్ తెలుగుజాతికి గర్వకారణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు.పారిశ్రామిక రంగ సంస్కరణలు,పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమని పేర్కొన్నారు.పారిశ్రామికవేత్తలు,న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబును ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఆయన పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా,దేశంలోనే ఉత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి,పారదర్శక పాలన రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని కర్రి సాయికృష్ణ తెలిపారు.సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే దేశ,విదేశీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంస్కరణలు,అవిశ్రాంత కృషి వల్లే ఈ ఘనత దక్కిందని పేర్కొన్నారు.ఈ అవార్డు ఆయన దూరదృష్టి గల నాయకత్వానికి దక్కిన సముచిత గౌరవమని కర్రి సాయికృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు సాయికృష్ణ తెలిపారు.

సైబర్ మెసేజ్లు పట్ల అప్రమత్తంగా ఉండండి

ఎస్.బి.ఐ ఆర్ఎం మహెూపతిరావు

విశాలాంధ్ర-యస్ .రాయవరం : సైబర్ మెసేజ్ లు పట్ల బ్యాంక్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మహెూపతిరావు సూచించారు. గురువారం సాయంత్రం మండలంలోని గుడివాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ అన్నదాత ఉత్సవ లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... బ్యాంకు ద్వారా అనేక పథకాలు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా బ్యాంక్ వినియోగదారులు సైబర్ మెసేజ్లు ఓటీపీలు వంటి వాటిపై అప్రమత్తంగా ఉండి మీ యొక్క సమాచారాన్ని ఇవ్వద్దని అభ్యర్థించారు. అనంతరము పలువురు బ్యాంక్ అధి కారులు మాట్లాడుతూ.. వ్యవసాయం వ్యాపారం డ్వాక్రా తదితర రుణాలు సకాలంలో తమ సంస్థ మంజూరు చేస్తుందని పేర్కొన్నారు .ఈ బ్రాంచ్ ఎంతో అభివృద్ధి చెందిందని ఎక్కడా లేని విధంగా అన్ని రంగాలలో రుణాలు మంజూరు అయిన బ్రాంచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ బ్యాంక్ అధికారులు రమేష్, శ్రీనివాస్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ తేజ ,ప్రముఖ రైతు శ్రీపతి రాజు, సర్పంచ్ లు దూళి శ్రీనుబాబు, మల్లె లోవరాజు, స్థానిక పెద్దలు ఎన్. వెంకట్రాజు, ప్రత్తిపాటి సత్యనారాయణ, దుర్గాప్రసాద్ ,కోరా జగదీష్, మామిడి చంటి ,కోడ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

"అటల్-మోదీ సుపరిపాలన యాత్ర"విజయవంతం చేయాలి

- మండల బీజేపీ అధ్యక్షులు మళ్ల కాళేశ్వరరావు

విశాలాంధ్ర-మునగపాక: "అటల్-మోదీ సుపరిపాలన యాత్ర" విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు మళ్ల కాళేశ్వరరావు పిలుపునిచ్చారు.మండలంలో నాగులపల్లి గ్రామంలో బీజేపీ మండల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాళేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు అటల్ మోదీ సుపరి పాలన శత జయంతి యాత్రలో భాగంగా ఈనెల 20వ తేదీన శనివారం,పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ కార్యాలయం నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు అనకాపల్లి మెయిన్ రోడ్డు గుండా ఫ్లైఓవర్ సర్కిల్ వైజాగ్ రోడ్ అనకాపల్లి వరకు జరుగును.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కలిసి కీర్తిశేషులు వాజ్పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమాన్ని కూటమి సభ్యులతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కరరావు,మండల మాజీ అధ్యక్షులు ఎల్లపు రాజేశ్వరరావు,సూరిశెట్టి రామకృష్ణ (సూపర్ సర్పంచ్),మొల్లేటి జగదీశ్వరరావు,కాండ్రేగుల గణేష్,సూరిశెట్టి శ్రీను,మళ్ల సత్యనారాయణ, ఎల్లపు శ్రీనివాసరావు, మద్దాల వెంకట్ నర్సింగ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోమల్లపూడి శివాలయ ధ్వజస్తంభం నిర్మాణానికి ఆర్థిక సహాయం..

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక క్షేత్రమైన కోమల్లపూడి లో నూతనంగా నిర్మిస్తున్న శివపార్వతుల విగ్రహాల ముందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ధ్వజస్తంభం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పవిత్ర కార్యక్రమానికి చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, రావికమతం మండలం టి. అర్జపురం గ్రామ సర్పంచ్ మడగళ అర్జున (పాల్గుణ),బుచ్చయ్యపేట మండలం పెదపూడి మాజీ ఎంపీటీసీ రుత్తుల రాము లు తమ వంతు సహకారం అందించారు, ఈ సందర్భంగా గేదెల సత్యనారాయణ ను సాలువ తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాము మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ప్రజల ఆధ్యాత్మిక భావోద్వేగాలకు కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలే కాకుండా గ్రామ ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు సహకరించడం ఎంతో ఆనందంగా ఉందని, శివాలయ నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, సౌభ్రాతృత్వం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గేదెల సత్యనారాయణ మాట్లాడుతూ..శివాలయం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎంవివి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గోకివాడ కోటేశ్వరరావు, మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు సింగంపల్లి రమేష్ , కోఆపరేటివ్ ప్రెసిడెంట్ డొంకిన అప్పలనాయుడు తోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు..